RNI-TELTEL/2017/72695

22 అక్టోబర్ 2023

# శుభ తెలంగాణ

ఆదివారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :229

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## ఖాళీ అవుతోన్న హైదరాబాద్ .. టోల్ ప్లాజాల దగ్గర భారీగా ట్రాఫిక్ జామ్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలో అతి పెద్ద పండుగ బతుకమ్మ, దసరా కావడంతో హైద రాబాద్ నగరం సగానికి పైగా ఖాళీ అవుతోంది. లక్షలాది మంది ప్రజలు సొంతూర్లకు వెళుతుండటంతో బస్టాండ్లు, రైల్వేష్టషన్లు, ఎక్కడ చూసినా జనమే కనిపిస్తున్నారు. దీంతో నగర శివారులు, చెక్ పోస్టులు, టోల్ ఫ్లాజాల దగ్గర భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. పతంగి టోల్ ప్లాజా దగ్గర భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. హైదరాబాద్– విజయవాడ జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. బీబీనగర్ మండలం గూడురు టోల్ ప్లాజా దగ్గర వాహనాలు భారీగా నిలిచిపోయాయి. దసర పండుగ సందర్భంగా ఊళ్లకు వెళుతుండడం, మరోవైపు ఎన్నికల సందర్భంగా

వివరాలు 2లో..



## తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ... ఏ పార్టీకి ఎన్ని సీట్లు అంటే

### ఇండియా టీవీ సర్వే ఫలితాలు

బీఆర్ఎస్‌కు 70, కాంగ్రెస్‌కు 34, బీజేపీకి 7 సీట్లు వస్తాయని వెల్లడించిన సర్వే

కేసీఆర్ పనితీరుపై మిశ్రమ స్పందన

హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్ హవా



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రానుందని, కానీ గతంలో వచ్చినట్లుగా 88 సీట్లు రాకపోవచ్చునని ఇండియా టీవీ సర్వే వెల్లడించింది. ఇండియా టీవీ సర్వే ఒపీనియన్ పోల్స్ ఫలితాల ప్రకారం బీఆర్ఎస్‌కు 70 సీట్లు, కాంగ్రెస్‌కు 34, బీజేపీకి 7 సీట్లు, మజ్లిస్ పార్టీకి 7 సీట్లు వస్తాయని తెలిపింది. 2018లో బీఆర్ఎస్‌కు 88 సీట్లు, కాంగ్రెస్‌కు 19 బీజేపీకి 1, మజ్లిస్‌కు 7 సీట్లు వచ్చాయి. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి

వివరాలు 2లో..

# తెలంగాణలో 72 మంది ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు

- 59 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు: ఏడీఆర్
- తెలంగాణలో మొత్తం ఎమ్మెల్యేల సంఖ్య 119
- 72 మంది ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్న ఏడీఆర్
- ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై హత్యాయత్నం కేసులు ఉన్నాయని వెల్లడి




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలో ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. పార్టీలన్నీ ఎన్నికల ప్రచారంలో స్పీడ్ పెంచాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఇప్పటికే తొలి జాబితాను రిలీజ్ చేసింది. రాష్ట్రంలోని ఎమ్మెల్యేల నేరచరిత్రపై అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) అక్టోబర్ 21న నివేదిక వెల్లడించింది. తెలంగాణలోని 118 ఎమ్మెల్యేల్లో 72 మందిపై క్రిమినల్ కేసులు, 46 మందిపై తీవ్రమైన క్రిమినల్ కేసులున్నట్లు ఏడీఆర్ వెల్లడించింది. 119 నియోజకవర్గాల్లో ప్రస్తుతం సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఒకటి ఖాళీగా ఉంది. ఎమ్మెల్యే సాయన్న మృతితో ఖాళీగాఉంది. అందుకే 118 మందిపై సర్వే చేసినట్లు ఏడీఆర్ వెల్లడించింది. 2018 ఎన్నికలకు ముందు అభ్యర్థులు సమర్పించిన అఫిడవిట్‌లు.. ఆ తర్వాత నిర్వహించిన ఎన్నికల ఆధారంగా ఈ నివేదిక రూపొందిం చారు. ఏడుగురు ఎమ్మెల్యేలపై ఐపీసీ సెక్షన్ 307 కంద హత్యాయత్నాకి సంబంధించిన కేసులు, నలుగురు ఎమ్మెల్యేలపై మహిళలపై నేరాలకు సంధించిన కేసులు ఉన్నాయని తెలిపింది. బీఆర్ఎస్ కు చెందిన 101 ఎమ్మెల్యేల్లో58 శాతం అంటే.. 59 మందిపై క్రిమినల్ కేసులు ..38 మందిపై తమపై తీవ్రమైన క్రిమినల్ కేసులున్నట్లు నివేదికలో తెలిపారు. నలుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలలో ఒక ఎమ్మెల్యేపై ఐపీసీ సెక్షన్ 379 కింద అత్యాచారానికి సంబంధించిన కేసులు నమోదు చేసినట్లు నివేదికలో తెలిపింది .ఏంఐఎంకు చెందిన ఏడుగురు ఎమ్మెల్యేల్లో ఆరుగ్గు (86శాతం) ,కాంగ్రెస్ కు చెందిన ఆరుగురు ఎమ్మెల్యేల్లో నలుగురు(67 శాతం), బీజేపీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేల్లో ఒకరు తమ అఫిడవిట్లలో తమపై క్రిమినల్ కేసులున్నట్లు ప్రకటించారు.

## కాంగ్రెస్ సునామీ చూసి కేటీఆర్ సన్నాసికి ఏం చేయాలో అర్థం కావడం లేదు

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం పక్కా అన్న రేవంత్

కాంగ్రెస్ కర్ణాటకను అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్న టీపీసీసీ చీఫ్

తెలంగాణ ప్రజలు మీ దుమ్ము దులుపుతారని కేటీఆర్‌పై ఆగ్రహం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం పక్కా అని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. కేటీఆర్ చేసిన ట్వీట్‌కు టీపీసీసీ చీఫ్ స్పందించారు. బీజేపీ దగ్గర శిష్యరికంతో ఈ డ్రామారావు ఫేక్ ప్రచారాల్లో రాటుదేలాడని, తెలంగాణలో కాంగ్రెస్ సునామి చూసి ఈ సన్నాసికి ఏం చేయాలో అర్థం కాక, ఇప్పుడు కోట్ల రూపాయలు పెట్టి ఫేక్ ప్రచారాలకు దిగాడని విమర్శించారు.నిన్న మొన్నటి దాకా కర్ణాటకలో అధికారంలో

వివరాలు 2లో..



## జగన్.. నీకేమైనా సిగ్గుందా?

### మోత్కుపల్లి తీవ్ర వ్యాఖ్యలు



- అధికారంలోకి రాగానే జగన్ కు మైకం కమ్మిందని విమర్శ
- చంద్రబాబుకు ఏదైనా జరిగితే జగన్ దే బాధ్యతని హెచ్చరిక
- ఆయనను జైలులో పెట్టి రాక్షసానందం పొందుతున్నాడన్న మోత్కుపల్లి

వివరాలు 2లో..

## బీజేపీతో కలిసే ప్రసక్తే లేదు

### బీజేపీతో పొత్తుపై కీలక ప్రకటన చేసిన బీహార్ సీఎం నితీశ్ కుమార్


**హైదరాబాద్(శుభ తెలంగాణ):** జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ) తిరిగి బీజేపీతో చేరబోతుందని వచ్చిన ఊహాగానాలకు ఆ పార్టీ అధినేత, బీహార్ సీఎం నితీశ్ కుమార్ తెరదించారు. బీజేపీతో కలిసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కాషాయ పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తామని తెలిపారు. కాగా, ఇటీవల మోతీహారిలోని మహాత్మా గాంధీ సెంట్రల్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో భాగంగా వేదికపై ఉన్న బీజేపీ

వివరాలు 2లో..



## అవకాశం దొరికితే నన్ను అరెస్టు చేస్తారు

### ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేశ్ బఘేల్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాయ్‌పూర్: దర్యాప్తు సంస్థలను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేశ్ బఘేల్ ఆరోపించారు. అవకాశం దొరికితే కేంద్రం తనను కూడా అరెస్టు చేయవచ్చని తెలిపారు. శనివారం ఆయన రాయ్‌పూర్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రజలకు ఆకర్షించే కార్యక్రమాలు బీజేపీ దగ్గర లేవని అందుకే రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు నిరంతరం ప్రయత్నిస్తోందని తెలిపారు. 15 ఏళ్లు అధికారంలో ఉన్నా వారు ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రైతులను పట్టించుకున్న దాఖలాలు

వివరాలు 2లో..



# కాంగ్రెస్ సెకండ్ లిస్ట్ పై ఉత్కంఠ.. 20 సీట్లపై కొలిక్కిరాని చర్చలు

**కేసీ వేణుగోపాల్ ఇంట్లో స్క్రీనింగ్ కమిటీ భేటీ!**

**కామ్రేడ్ల పొత్తుపై కొనసాగుతున్న సస్పెన్స్**

**హుస్నాబాద్, కొత్తగూడెం అడుగుతున్న సీపీఐ**

**పాలేరు, ఇబ్రహీం పట్నం కోసం సీపీఎం పట్టు**

**సీపీఎం, సీపీఐలకు ఒక్కొక్క సీటు ఇచ్చే చాన్స్?**

**ఈ రాత్రికి కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ మీటింగ్**

**దాదాపుగా పూర్తి స్థాయిలో రేపు జాబితా విడుదల చేసే అవకాశం**






హైదరాబాద్: కాంగ్రెస్ సెకండ్ లిస్ట్ పై సర్వత్రా ఉత్కంఠ కొనసాగుతోంది. గత ఆదివారం 55 మందితో తొలిజాబితా విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీకి సెకండ్ లిస్ట్ తయారీ కత్తిమీద సాములా మారింది. దాదాపు 15 నుంచి 20 సెగ్మెంట్ల విషయంలో స్క్రీనింగ్ కమిటీ సభ్యుల మధ్య ఏకాభిప్రాయం రావడం లేదని సమాచారం. ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్న స్క్రీనింగ్ కమిటీ సభ్యులు ఏఐసీసీ నాయకుడు కేసీ వేణుగోపాల్ ఇంట్లో భేటీ అయ్యారు. ప్రధానంగా ఇద్దరు నేతలు పోటీ పడుతున్న సెగ్మెంట్లలో ఎవరిని ఫైనల్ చేయాలనేదానిపై కసరత్తు చేస్తున్నారు. తుది జాబితా రూపొందించి కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీకి అందించనున్నారు. ఇవాళ రాత్రి కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ జాబితాను ఫైనల్ చేసే అవకాశం ఉంది. దీంతో రేపు ఉదయం జాబితా వెలువడే అవకాశాలున్నాయి. కీలక నేతలు టికెట్ ఆశిస్తున్న స్థానాలపైనే ప్రతిష్టంబన కొనసాగుతున్నట్టు తెలుస్తోంది. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్ టికెట్ ఆశిస్తున్నారు. గతంలో ఇక్కడ పోటీ చేసి ఓటమి పాలైన ప్రవీణ్ రెడ్డి తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇదే టికెట్ ను పొత్తులో భాగంగా తమకు కేటాయించాలని సీపీఐ కోరుతోంది. ఇక్కడి నుంచి చాడ వెంకటరెడ్డి బరిలోకి దిగాలని భావిస్తున్నట్టు సమాచారం. ఈ స్థానాన్ని సీపీఐకి కేటాయించే అవకాశాలు తక్కువేనని తెలుస్తోంది. దీంతో పాటు ఎల్బీనగర్ స్థానాన్ని మాజీ ఎంపీ మధుయాష్కీ కోరుతున్నారు. ఇదే స్థానం కోసం మల్ రెడ్డి రాంరెడ్డి పట్టుబడుతున్నారు. ఖమ్మం, ఇబ్రహీం పట్నం, పాలేరు స్థానాలను పొత్తులో భాగంగా తమకు కేటాయించాలని సీపీఎం కోరుతోంది. అయితే ఇబ్రహీం పట్నం నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, పాలేరు నుంచి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం నుంచి తుమ్మల నాగేశ్వరరావు టికెట్ ఆశిస్తున్నారు. అయితే కాంగ్రెస్ మాత్రం సీపీఎంకు మిర్యాలగూడ టికెట్ ఇస్తామనే ఆఫర్ ఇస్తోంది. తమకు మునుగోడు స్థానాన్ని కేటాయించాలని సీపీఎం కోరుతుండటం గమనార్హం. కనీసం ఫ్రెండ్లీ కంటెస్ట్ కైనా ఓకే చెప్పాలని సీపీఎం కోరుతుండగా కాంగ్రెస్ అందుకు సమ్మతించడం లేదు.

**తుది వరకు ప్రయత్నాలు**

టికెట్ ఆశిస్తున్న నేతలకు ఢిల్లీలోని తెలంగాణ భవన్ కేరాఫ్ గా మారింది. చివరి ప్రయత్నాల కోసం హస్తిన చేరిన నేతలు వివిధ మార్గాల ద్వారా తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. కొందరు కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ద్వారా ప్రయత్నాలు సాగిస్తుండగా కొందరు ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి తమకు టికెట్ వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సెకండ్ లిస్టో ఎన్ని సెగ్మెంట్లుంటాయి? సీపీఐ, సీపీఎం స్థానాలపై క్లారిటీ ఇస్తుందా..? లేక కొన్ని స్థానాలను పెండింగ్ లో పెడుతుందా.? అన్నది ఉత్కంఠగా మారింది.

**అసంతృప్తులు దారికొచ్చేదెలా?**

కాంగ్రెస్ పార్టీ 55 మందితో గత ఆదివారం ఫస్ట్ లిస్ట్ విడుదల చేసింది. ఆ తర్వాత చాలా మంది లీడర్లు పార్టీని వీడారు. ఉప్పల్ నుంచి టికెట్ ఆశించిన రాగిడి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ లో చేరారు. కొల్లాపూర్ టికెట్ పై ఆశలు పెట్టుకున్న జగదీశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ను వీడారు. తాను ఫార్వార్డ్ బ్లాక్ నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు. మేడ్చల్ టికెట్ ఆశించిన హరివర్ధన్ రెడ్డి అసంతృప్తితో ఉన్నారు. ఆయన అనుచరులు ఏకంగా గాంధీభవన్ ఎదుటే పీసీసీ చీఫ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. గద్వాల టికెట్ ఆశించిన కురువ విజయ్ కుమార్ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిపై తిరుగుబాటు జెండా ఎత్తారు. రేవంత్ టికెట్ అమ్ముకున్నారంటూ బహిరంగ ఆరోపణలు చేశారు. రెండో జాబితా ప్రకటిస్తే ఇంకా ఎంత మంది బయటికి వెళ్తారోననే భయం కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వాన్ని వెంటాడుతోంది.

# కాంగ్రెస్‌కు 40 నియోజకవర్గాల్లో అభ్యర్థులు లేరు... బీజేపీ 110 స్థానాల్లో డిపాజిట్ కోల్పోతుంది: కేటీఆర్

**ప్రచారంలో ముందున్నాం... ఫలితాల్లోనూ ముందుంటామన్న కేటీఆర్**

**తాము రెండు నెలల క్రితమే అభ్యర్థులను ప్రకటించామన్న మంత్రి**

**గతంలో వచ్చిన 88 స్థానాల కంటే అధిక స్థానాల్లో విజయం సాధిస్తామన్న కేటీఆర్**



తాము ప్రచారంలో ముందున్నామని, అలాగే ఫలితాల్లోనూ ముందు ఉంటామని మంత్రి కేటీఆర్ అన్నారు. శనివారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... తాము అభ్యర్థులను ఎప్పుడో ప్రకటించామన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించి ఇప్పటికి రెండు నెలలు అవుతోందన్నారు. బీ ఫారాలు అందించడం కూడా పూర్తయిందన్నారు. దీంతో ప్రచారంలో ముందున్నామని, తర్వాత ఫలితాల్లోను ముందే ఉంటామన్నారు. గతంలో వచ్చిన 88 స్థానాల కంటే అధిక స్థానాల్లో తాము విజయం సాధిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి 40 నియోజకవర్గాల్లో అభ్యర్థులే లేరన్నారు. ఇక బీజేపీ అయితే యుద్ధానికి ముందే చేతులు ఎత్తేసిందని ఎద్దేవా చేశారు. బీజేపీ 110 స్థానాల్లో డిపాజిట్ కోల్పోవడం ఖాయమన్నారు.

# గ్రూప్ 1 రద్దుపై సుప్రీంకోర్టుకు టీఎస్ పీఎస్సీ?




**ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేసిన హైకోర్టు**

**సుప్రీంలో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసిన చైర్మన్**

**ఢిల్లీలో లాయర్లతో టీఎస్ పీఎస్సీ చైర్మన్, సెక్రటరీ చర్చలు**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్ పీఎస్సీ) ఇటీవల నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను హైకోర్టు రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ పరీక్షలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ పలువురు అభ్యర్థులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిని విచారించిన రాష్ట్ర హైకోర్టు.. పరీక్షను రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. అయితే, హైకోర్టు ఆదేశాలపై టీఎస్ పీఎస్సీ సుప్రీంకోర్టును ఆశ్రయించినట్లు సమాచారం. సీనియర్ అడ్వకేట్ ద్వారా సుప్రీంలో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది.

ఈ విషయంలో సుప్రీం లాయర్లతో సంప్రదింపుల కోసం టీఎస్ పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డి, సెక్రటరీ అనితా రామచంద్రన్ ఢిల్లీకి వెళ్లారు. సుప్రీంకోర్టులో అనుకూలంగా తీర్పు వస్తే ఎలక్షన్ కమిషన్ నుంచి అనుమతి తీసుకుని ప్రిలిమ్స్ ఫలితాలను విడుదల చేయాలని కమిషన్ అధికారులు భావిస్తున్నారు. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు సమర్థిస్తే తదుపరి ఏంచేయాలనే విషయంపైనా అధికారులు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

# తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల పరిశీలకులుగా కర్ణాటక మంత్రి బోసురాజు, అశోక్ శంకర్రావు

**తెలంగాణలో రాజుకున్న ఎన్నికల వేడి**

**అభ్యర్థుల జాబితా రూపకల్పనలో కాంగ్రెస్ కసరత్తులు**

**ఈ రాత్రికి లేదా రేపు అభ్యర్థుల జాబితా విడుదలయ్యే అవకాశం**

తెలంగాణ ఎన్నికల తేదీ వచ్చిన నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక కోసం కసరత్తులు చేస్తోంది. ఇవాళ ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఇదే అంశంపై సమావేశం నిర్వహించారు. దాదాపు 6 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశం కొద్దిసేపటి కిందట ముగిసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను ఈ రాత్రికి లేదా రేపు విడుదల చేయనున్నారు. ఇక, కాంగ్రెస్ పార్టీ నేటి సమావేశంలో తెలంగాణ ఎన్నికలకు పరిశీలకులను నియమించింది. తెలంగాణ ఎన్నికల పరిశీలకులుగా కర్ణాటక మంత్రి బోసురాజు, అశోక్ శంకర్రావులను నియమించింది.

## జగన్.. నీకేమైనా సిగ్గుందా?

యువకుడు, ఉత్సాహవంతుడు ఒకసారి అవకాశం ఇస్తే బాగా పాలిస్తాడనే ఉద్దేశంతో జగన్ కు ఆంధ్రప్రదేశ్ ప్రజలు అవకాశం ఇచ్చారని మోత్కుపల్లి నర్సింహులు పేర్కొన్నారు. తాను కూడా అదే ఉద్దేశంతో గత ఎన్నికలకు ముందు జగన్ కు ఓటేయాలని పిలుపునిచ్చానని చెప్పారు. అయితే, అధికారంలోకి రాగానే జగన్ కు మైకం కమ్మిందని విమర్శించారు. తన విజయానికి పాటుపడ్డ తల్లిని, చెల్లిని జగన్ బయటకు పంపించాడని ఆరోపించారు. ప్రజల కోసమే నిరంతరం ఆలోచించే ప్రజా నాయకుడు చంద్రబాబును జైలుకు పంపి జగన్ రాక్షసానందం పొందుతున్నాడని విమర్శించారు. 'జగన్.. వయసులో చిన్నవాడివి.. నీకేమైనా సిగ్గుందా.. చంద్రబాబు లాంటి గొప్ప నాయకుడిని అరెస్టు చేయిస్తావా' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు శనివారం ఎన్టీఆర్ ఘాట్ ను సందర్శించిన మోత్కుపల్లి, ఎన్టీఆర్ సమాధి వద్ద నివాళులు అర్పించారు.

చంద్రబాబు అవినీతికి పాల్పడే నేత కానే కాదని, క్రిమినల్ అసలే కాదని మోత్కుపల్లి స్పష్టం చేశారు. స్కిల్ కేసు పేరుతో ఎన్నికల ముందు అరెస్టు చేయించడాన్ని తప్పుబట్టారు. చంద్రబాబు అవినీతి చేశాడని ఆరోపిస్తున్న జగన్.. ఈ నాలుగేళ్ల పాలనలో ఏంచేశాడని నిలదీశారు. లక్షల కోట్ల బడ్జెట్ పెట్టి ప్రజలకు సొమ్ము పంచిన చంద్రబాబు ఈ ముష్టి 370 కోట్లకు ఆశపడతారా అని ప్రశ్నించారు. చంద్రబాబు వయసుకైనా గౌరవమిచ్చి ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే జైలులో చంద్రబాబుకు ఏదైనా జరిగితే జగన్ బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## గగన్ యాన్ ప్రయోగంలో తలెత్తిన సమస్య ఇదే

- మొదటి పేజి తరువాయి

సమస్యలు తలెత్తాయో ఇస్రో చీఫ్ సోమనాథ్ వెల్లడించారు. లాంచింగ్ సమయంలో గ్రౌండ్ కంప్యూటర్ లో ఇబ్బంది తలెత్తిందని ఆయన తెలిపారు. ఆ తర్వాత దాన్ని వెంటనే సరిచేసి మిషన్ ను సక్సెస్ చేశామని చెప్పారు. శబ్ద వేగం కంటే కొంచెం వేగంగా వెహికల్ ప్రయాణించిందని తెలిపారు. క్రూ మాడ్యూల్ ని ఎస్కేప్ సిస్టమ్ విజయవంతంగా వేరు చేసిందని... సముద్రంలో టచ్ డౌన్ ఆపరేషన్ విజయవంతమయిందని చెప్పారు. క్రూ మాడ్యూల్ ని రికవరీ చేసి... డేటాను పరిశీలిస్తామని... ఆ తర్వాత ఈ మిషన్ కు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడిస్తామని తెలిపారు.

## ఖాళీ అవుతోన్న హైదరాబాద్ .. టోల్ ప్లాజాల దగ్గర భారీగా ట్రాఫిక్ జామ్

- మొదటి పేజి తరువాయి

డీసీపీ రాజేష్ చంద్ర,ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఒక్కో వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ ముందుకు పంపించడంతో టోల్ ప్లాజా దగ్గర కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. జనమంతా ఊర్లకు వెళుతుండటంతో హైదరాబాద్ నగరం ఖాళీ అవుతోంది. రోడ్లపై రద్దీ తగ్గిపోయింది. ట్రాఫిక్ తగ్గిపోయింది. ఇక ఊర్లకు వెళుతున్న వారికి పోలీసులు హెచ్చరిక జారీ చేశారు పోలీసులు. ఇళ్లకు తాళం వేసేముందు ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని సూచించారు. దొంగలు పడే అవకాశమున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## అవకాశం దొరికితే నన్ను అరెస్టు చేస్తారు

- మొదటి పేజి తరువాయి

లేవన్నారు. అధికారం కోసం ఎంతకైనా దిగజారడానికి కాషాయ పార్టీ నాయకులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తప్పకుండా గెలుస్తుందని దీమా వ్యక్తం చేశారు.

## బీజేపీతో కలిసే ప్రసక్తే లేదు

- మొదటి పేజి తరువాయి

నాయకులను ఉద్దేశించి నితీశ్ మాట్లాడుతూ.. 'ఇక్కడ ఉన్న వారంతా నా స్నేహితులే. నేను ఉన్నంత కాలం మీరు ఉంటారు' అని వ్యాఖ్యానించారు. దీంతో నితీశ్ మళ్లీ ఎన్డీయే గూటికి చేరబోతున్నారనే కథనాలు వెలువడ్డాయి. అయితే తన ప్రకటనను తప్పుగా అర్థం చేసుకున్నారని నితీశ్ తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గుర్తుంచుకోవాలనే ఉద్దేశంతోనే మాట్లాడానని చెప్పారు. మరోవైపు నితీశ్ వ్యాఖ్యలతో బీజేపీకి సంబంధం లేదని ఆ పార్టీ నేతలు కొట్టిపారేశారు.

## తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ... ఏ పార్టీకి ఎన్ని సీట్లు అంటే

- మొదటి పేజి తరువాయి

వస్తుందని వెల్లడించింది. ఈ సర్వే ప్రకారం కేసీఆర్ పనితీరు చాలా బాగుందని 45 శాతం మంది, పర్వాలేదు అని 15 శాతం మంది, ఏమీ బాగాలేదని 40 శాతం మంది అభిప్రాయపడ్డారు. జీహెచ్ఎంసీ పరిధిలో బీఆర్ఎస్ 13 సీట్లు గెలవవచ్చునని ఈ సర్వే వెల్లడించింది. కాంగ్రెస్ 5, బీజేపీ 3 స్థానాల్లో గెలవవచ్చునని పేర్కొంది.

## కాంగ్రెస్ సునామీ చూసి కేటీఆర్ సన్నాసికి ఏం చేయాలో అర్థం కావడం లేదు


- మొదటి పేజి తరువాయి

ఉన్న వీళ్ళ మిత్ర పార్టీ బీజేపీ, 40 శాతం కమిషన్లతో రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీయించిందని, అలాంటి పరిస్థితుల్లో అధికారం చేపట్టిన కాంగ్రెస్ 100 రోజుల్లోపే ఇచ్చిన గ్యారంటీలను అమలు చేసి, రాష్ట్రాన్ని మళ్ళీ అభివృద్ధి వైపు నడిపిస్తోందన్నారు.

ఇప్పుడు తెలంగాణాలోనూ కాంగ్రెస్ దూసుకెళ్తుంటే, ఇన్ని రోజులు నింపుకున్న జేబులను ఇప్పుడు దులుపుతున్నారన్నారు. మీరెన్ని తప్పుడు ప్రచారాలు చేసినా, కోట్లాది రూపాయలు కుమ్మరించినా, తెలంగాణ ప్రజలు మీ తోడు దొంగల దుమ్ము దులపడం ఖాయమని రేవంత్ అన్నారు. కాంగ్రెస్ వస్తుంది! తెలంగాణ గెలుస్తుంది! అని ట్వీట్ ముగించారు.

# పేదల రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

● బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి



**చౌటుప్పల్ శుభ తెలంగాణ :**ఏనుముల రేవంతన్న చలమల్ల కృష్ణారెడ్డి అండతో లక్కారం గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి చలమల్ల కృష్ణారెడ్డి చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర శనివారం లక్కారం గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ పేదల రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని, పేద విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలో చదువుకోవడానికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని, పేద ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం చేయించుకోవడానికి ఆరోగ్యశ్రీ పథకం తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్,మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,పాశం కృష్ణ,పాశం శ్రీను,లందగిరి యాదయ్య,ఎర్ర శంకర్ ,బద్రి గాలయ్య,బద్రి బాలరాజు, ఊదరి ఉపేందర్, ఎర్ర శ్రవణ్, ఎర్ర దిలీప్,ఎర్ర శ్రీధర్ ,ఎర్ర విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ దత్తత వాసాలమర్రి గ్రామం అభివృద్ధి ఎందుకు చేయలేదు-బీర్ల ఐలయ్య

● వాసాలమర్రి లో కేసీఆర్ దోస్తు ఆకుల అగవ్వను ఓటు వేయమని కోరిన బీర్ల ఐలయ్య



**వలిగొండ శుభ తెలంగాణ :**ప్రజా చైతన్య యాత్రలో భాగంగా,యాదాద్రి భువనగిరి జిల్లా అలేరు నియోజకవర్గం,తుర్కపల్లి మండలంలో రెండో రోజు ప్రచారం కొనసాగుతుంది.ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ పార్టీ అలేరు అసెంబ్లీ అభ్యర్థి బీర్ల ఐలయ్య ప్రజల్లోకి వెళు న్నారు.మండలంలోని సీఎం కేసీఆర్ దత్తత గ్రామం వాసాలమర్రి,ఎమ్మెల్యే గొంగిడి సునీత దత్తత గ్రామం కొండాపూర్,గోపాలపురం, నాగయపల్లి,చిన్నలక్ష్మపూర్,పొత్తిమర్రితాండ,కెవుల తాండ,ధర్మారం,ధర్మారం పెద్దతండా,గ్రామాల్లో ప్రచారం కొనసాగింది.అధికారంలో లేనప్పుడే అనేక గ్రామాల్లో సేవ కార్యక్రమలు చేశామన్నారు.వాసాలమర్రి గ్రామంలో సీఎం కేసీఆర్ దోస్తు అని చెప్పుకున్న ఆకుల అగవ్వను కలసి ఓటు వెయ్యమని కోరారు.గ్రామంలో ఎక్కడ చూసినా పెంకుటిల్లే ఉన్నాయని,దత్తత తీసుకున్న అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.ఒక్కసారి చేయి గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తే ప్రభుత్వంతో,నా సొంత నిధులతో గ్రామాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## దుస్తులు పంపిణీ చేసిన రజాక్



శుభ తెలంగాణ : బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా శనివారం మద్దిరాల మండల కేంద్రంలో మద్దిరాల గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు మరియు గ్రామ పంచాయితీ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేసిన సూర్యాపేట జిల్లా రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్%ఞ%ఇంతియాజ్ .అనంతరం వార్డు సభ్యులు గ్రామ సర్పంచ్ ఇంతియాజ్ రజాక్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గూడ వెంకట్ రెడ్డి, వడ్డాణం మధుసూదన్, మల్లాల నర్సయ్య, యల్లు శివారెడ్డి, చామకూరి సోమయ్య,బిక్షం, శేరి మోహన్ రెడ్డి, యేలేటి లింగారెడ్డి, వల్లపు రమేష్, పాల్వాయి లింగయ్య, రాంపాక రవి,దండే నర్సయ్య, వార్డు సభ్యులు మట్టిపెల్లి అశోక్,మారోజు స్వప్న బ్రహ్మం, చామకూరి లక్ష్మమ్మ మల్లయ్య, కోట రాద వేణు, ముద్ద సుభద్ర బిక్షం, సూర అప్పరాములు, రాంపాక నాగరాజు, రాంపాక మహిబూబ రవి ,గ్రామ పంచాయితీ సిబ్బంది కాసు రాఘవరాజు, రాంపాక సుధాకర్,దామోదర్ ,కొడిశాల లింగయ్య, రాంపాక కిష్టయ్య, నాగేల్లి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



శుభ తెలంగాణ :నల్లగొండ జిల్లా స్టాపర్: జిల్లా శాలిగౌరారం మండలంలోని అంజనా వైన్స్ ఎలక్షన్ కోడ్ కి విరుద్ధంగా ఇష్టానుసారంగా బెల్ట్ షాప్ ల కి మద్యం విక్రయాలు చేస్తుంది. స్థానికులకు మందు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనిపై తక్షణమే ఆప్కారి శాఖ స్పందించాలని స్థానికులు వేడుకుంటున్నారు ఇలాంటి చర్యలకు పాల్పడిన వారు పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు

## కొంతం భాస్కర్ రెడ్డి,భవాని దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం



**చౌటుప్పల్ శుభ తెలంగాణ :**చౌటుప్పల్ మండల కేంద్రంలోని ధర్మోజి గూడెం గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో గ్రామానికి చెందిన కొంత భాస్కర్ రెడ్డి,భవాని దంపతుల చేతుల మీదుగా శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారిచే ఏర్పాటు చేయబడిన అన్నదాన కార్యక్రమంలో వారి చేతులు మీదుగా పూజలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాతలు మాట్లాడుతూ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్నం లావణ్య మల్లేష్, ఏనుగు రవీందర్ రెడ్డి, ఐతరాజు లింగస్వామి, రాచకొండ భార్గవ్, కొంతం గోవర్ధన్ రెడ్డి ,ఏనుగు నవీన్ రెడ్డి, సుర్కంటి సునీల్ రెడ్డి, పిసాటి శశిధర్ రెడ్డి, పగిళ్ల కిరణ్ కుమార్ రెడ్డి, జంగం సందీప్, ఐతరాజు శ్రీకాంత్, పిసాటి హరీష్ రెడ్డి, ఐతరాజు సాయి, ఏనుగు నవీన్ రెడ్డి ,గునుగంటి వేణు, ఐతరాజు విగ్నేష్ ముప్పిడి భాను తదితరులు పూజా కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

## నూతన హెూటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కుంభం....

● పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి
● హాజరైన ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి



**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పరిధిలోని టేకుల సోమారం గ్రామ పరిధిలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ దగ్గర నూతన శ్రీ సాత్విక్ హెూటల్ ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమేష్ రాజు,సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్,బద్దం సంజీవరెడ్డి,ఏ జే ఆర్ ఫౌండేషన్ టీం సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు బంధుమిత్రులు అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే నా ధ్యేయం కల్పనా గాయత్రి వైయస్సార్ తెలంగాణ పార్టీ

**శుభ తెలంగాణ :**ఉప్పల్ నియోజకవర్గంలో కల్పన గాయత్రి నామినేషన్ దరఖాస్తు చేసుకున్న శుభతరుణంలో పర్యటించి స్తానిక సమస్యల గూర్చి అడిగి తెలుసుకున్నారు అందులో భాగంగానే కల్పనా గాయత్రి అభిమానులను స్థానిక పెద్దలను కార్యకర్తలకు రానున్న రోజుల్లో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని వైయస్సార్ తెలంగాణ పార్టీ జెండాను ఉప్పల్ నియోజకవర్గంలో ఎగరవేసే దిశలో కలిసికట్టుగా పనిచేయాలని ఐక్యంగా ఉంటూ వైఎస్ షర్మిల నాయకత్వాన్ని బలపరుస్తూ ముందుకెళ్లాలని ఉప్పల్ నియోజకవర్గ అభ్యర్థిగా మీకు సేవ చేయడానికి కంకణ బద్ధురాలునై. వస్తున్న తనను ఆశీర్వదించాలని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలను తను కోరారు ప్రతి పోలింగ్ బూతుల్లో 15 మందిని నియమించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు అహర్నిశలు ప్రజా సంక్షేమం కోసం పాటుపడతానని ప్రజల సమస్యల పట్ల పోరాటం చేస్తానని అసెంబ్లీలో తన గొంతును వినిపిస్తానని తన ధీమాను ప్రజలకు తెలియజేశారు ఈ సందర్భంగా వైయస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి పేద ప్రజలకు ఆరోగ్యాన్ని డబుల్ బెడ్ రూంలు అందించిన వైయస్సార్ ఎన్నటికీ మరువలేమని పావలా వడ్డీ రుణాల గురించి ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత వైఎస్ఆర్ ది విశేషమైన సేవలు అందించారని కొనియాడారు రానున్న రోజుల్లో వైయస్ షర్మిలమ్మ కూడా తండ్రిని మించిన తనయురాలిగా మంచి నాయకురాలుగా పేరు తెచ్చుకుంటుంది అనే ధీమాను వ్యక్తం చేశారు అనునిత్యం ప్రతిక్షణం ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలిపారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా రానున్నది ఉప్పల్ నియోజక వర్గం లో వైఎస్సార్ తెలంగాణ పార్టీ జెండా విజయకేతనం ఎగుర వేస్తుందని దీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో దనమ్మ రాణి సుగుణ మరియమ్మ ఎల్లమ్మ పుష్ప వెంకట్ మనోహర్ రాజు లక్ష్మణ్ వీరమ్మ సుజాత అనురాధ తదితరులు పాల్గొన్నారు..



## పులిగిల్లలో ఘనంగా శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

● ప్రత్యేక పూజలు నిర్వహించిన మెరుగు రాములు కుటుంబ సభ్యులు
● ఏడవ రోజు సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు



**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో శాంతినగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుచున్నారు. ఈ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం ఏడవ రోజు అయినటువంటి శ్రీ దుర్గా దేవి అవతారంలో అమ్మవారిని అలంకరించి రంగురంగుల పుష్పాలతో నైవేద్యం సమర్పించి సందర్భంగా మెరుగు రాములు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 15వ తారీఖు నుండి 24వ తేదీ వరకు జరిగే నవరాత్రి ఉత్సవాలలో భక్తులు పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కోలిచి తల్లి కృపకు పాత్రులు కాగలరని మండప పూజారి ప్రసాద్ శర్మ తెలియజేశారు. ఇట్టి పూజ కార్యక్రమంలో మెరుగు మల్లేష్ దంపతులు,మెరుగు వెంకటేష్ దంపతులు, మెరుగు కృష్ణ దంపతులు శాంతినగర్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## కార్యకర్తలందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటాం.

● బిఆర్ఎస్ పార్టీలో వర్గపోరు లేదు.
● పార్టీ వీడి పోతే నష్టం వారికే.
● బిఆర్ఎస్ సంక్షేమ పథకాలే గెలుపుకు మార్గదర్శకాలు.
● బూత్ కమిటీ మెంబర్లు ప్రజలతో మమేకమై ఉండాలి.
● మండల అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి,కో ఆప్షన్ ఎండి రహీం.
● పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు సూర్యచంద్ర.



**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :** రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని బిఆర్ఎస్ పార్టీ దేనికైనా సిద్ధమని, చిన్న చిన్న సమస్యలను పెద్దగా పట్టించుకోవద్దని కార్యకర్తలు అందరూ సమానుకూలంగా బి ఆర్ఎస్ పార్టీకీ సేవలందిస్తున్నారని మండల అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి తెలిపారు.మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రహీం మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పాలనలో ప్రజలందరికీ మేలు జరిగిందని పథకాలే మార్గదర్శకాలుగా నిలబడుతున్నాయని మండల కో ఆప్షన్ సభ్యులు మాట్లాడుతూ ఎండి రహీం మాట్లాడుతూ కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేయాలని ఇతర పార్టీలలో వర్గాలు ఉన్నట్టుగా బిఆర్ఎస్ పార్టీలో వర్గాలు లేవని పార్టీలో ఉన్న బడాబడా నాయకులు పార్టీని వదిలిపెట్టి పోతే లోటు వారికే తప్ప కార్యకర్తలకు కాదని కార్యకర్తలు అందరికీ ఎండి రహీం దిశా నిర్దేశం చేశారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ కుమారుడు బానోతు సూర్యచంద్ర బూత్ కమిటీ మీటింగ్లో కార్యకర్తల ఉద్దేశించి చిన్న చిన్న సమస్యలు ఉంటే మండల కమిటీకి గుర్తు చేయాలని వెంటనే ఆ సమస్యలను పరిష్కరించి ముందుకు సాగాలని బూత్ కమిటీ మెంబర్స్ అందర్నీ ఏకతాటిపై పార్టీ కోసం సేవలందించే విధంగా పయనించాలని బిఆర్ఎస్ పార్టీలో పథకాల వల్ల ప్రజలందరికీ సహాయం అందిందని ఇప్పుడు కూడా రాబోయే ఎన్నికలలో ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేసి కెసిఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రి గా, శంకర్ నాయక్ మళ్లీ గెలిపించి మంత్రిగా చూడడానికి కార్యకర్తలందరూ శ్రమించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్,మాజీ ఎంపిటిసి ఐలబోయిన సమ్మక్క, వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, సీనియర్ నాయకులు జలగం సంపత్ రావు, వాంకుడోత్ కటార్ సింగ్ ,టౌన్ అధ్యక్షులు చీదురీ వెంకన్న, అధికార ప్రతినిధి నరసింహ నాయక్ యూత్ అధ్యక్షులు కోడి రవి, టౌన్ యూత్ అధ్యక్షులు నూకల అశోక్, పెసర శివ, నవీన్, ఎల్లయ్య, వెంకన్న, హరీష్, యాదగిరి, సూరయ్య,మధు, యుగేందర్, గణేష్, మహేష్, తదితరులు ఉన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

ఎస్సై గండ్రాతి సతీష్




**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**(సాయి)పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నర్సింహులపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తుల శాంతియుతరాలి స్థానిక ఎస్సై గండ్రాతి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి,ఎందరో పోలీసు అమరవీరుల త్యాగ ఫలితంగానే మనం సంతోషంగా జీవిస్తున్నామని, వారి త్యాగాలు వృధా కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే మునుగోడు అభివృద్ధి





- తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించండి
- కాంగ్రెస్ పార్టీని ఆదరించండి...అప్పుడనై ఆదుకుంటా
- అమలు గాని హామీలతో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో...
- బడుగు బలహీన వర్గాల అభివృద్ధి... కాంగ్రెస్ తోనే సాధ్యం
- టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి

**చౌటుప్పల్ శుభ తెలంగాణ :**మునుగోడు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ఈసారి జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని లింగోజిగూడెం, తంగేడి పల్లి, లింగారెడ్డిగూడెం, తాళ్లసింగారం ,లక్కారం గ్రామాలలో గడపగడపకు ప్రజా చైతన్య యాత్రను శనివారం నిర్వహించారు. అన్ని గ్రామాలలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజలను పలకరిస్తూ వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో ప్రజల సహకారాన్ని నిజం చేసిన కాంగ్రెస్ పార్టీని ఆదరించి రానున్న అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించాలని మునుగోడు ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలపై గడపగడపకు తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను పక్కాగా అమలు చేస్తుందన్నారు. తెలంగాణ బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు గాని హామీలతో మరోసారి ప్రజలను మోసం చేయడానికి సిద్ధంగా ఉందని, ప్రజలు ఎవరు కేసీఆర్ గారడి మాటలు నమ్మవద్దని మోసపోవద్దని అన్నారు. ఈ తొమ్మిదిన్నర సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని అన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం లో జరుగుతున్న పనులకు కాంట్రాక్టర్లుగా తమ బంధువులకు అప్పచెప్పారని అన్నారు. ఈ తొమ్మిదిన్నర సంవత్సరాలలో గుర్తుకు రాని అభివృద్ధి ఇప్పుడే గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. ఎక్కడ రోడ్లు వేసిన నాణ్యత లేని రోడ్లను వేస్తున్నారని అన్నారు. దళితులకు మూడెకరాలు, దళితులను సీఎం చేస్తానన్న మాట, దళిత బంధు, కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు కేసీఆర్ ప్రభుత్వం ఎంత మందికి ఇచ్చిందో ప్రజాక్షేత్రంలో తెలపాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగులు నిరాశ పడకుండా ఒకేసారి రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని అన్నారు. అలాగే గ్రామాలలో బెల్టు షాపులను పూర్తిగా తొలగించి వేస్తామని అన్నారు. మహిళలకు రాష్ట్రంలో ఎక్కడ తిరిగిన బస్సులలో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తామని తెలిపారు.అలాగే వివాహం చేసుకునే మహిళలకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం కూడా అందజేస్తున్నామని అన్నారు. రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీని చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అతి తక్కువ ధరకే గ్యాస్ లీడర్ ను అందిస్తాం అనగానే బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇస్తామని అంటుంది. మరి తొమ్మిది సంవత్సరాల నుంచి గ్యాస్ సిలిండర్ను తక్కువ ధరకు ఎందుకు అందించలేదో తెలపాలని ప్రశ్నించారు. మునుగోడు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఒకసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించినట్లయితే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, యువజన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాధగోని శేఖర్ గౌడ్, కేతరాజు అచ్చయ్య, బత్తుల శ్రీహరి, ఎర్రగోని లింగస్వామి, బండమీది వెంకటేష్, కళ్లెం దయాకర్ రెడ్డి, బోసి బాబు, బండమీది ఎల్లయ్య, పందుల రాజేష్, బొజ్జ బుచ్చయ్య, ఉదరి సురేష్, ఊదరి మహేష్, దేశ గోని వెంకటేష్ చిగురు యాదయ్య ,ఏదుల అరవింద్ రెడ్డి, ఏదుల నరేందర్ రెడ్డి, ముసుకు రాజేష్,ఉదరి యాదయ్య, ఉదరి నరసింహ, దొనకొండ కృష్ణ,సుర్వి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత సన్నిధిలో ప్రత్యేక పూజలో పాల్గొన్న కుంభం....

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శివాజీ యువజన సంఘం వారి ఆహ్వానం మేరకు దుర్గ మాత పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రజలందరూ ఆనందంగా ఉండాలని కోరుకున్నారు,అనంతరం యువజన సంఘ సభ్యులు అనిల్ కుమార్ రెడ్డిని స్థానిక ప్రజా,ప్రతినిధులను సన్మానం చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో శివాజీ యువజన సంఘ సభ్యులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ లో భారీ చేరికలు

- బి ఎల్ ఆర్ ని భారీ మెజార్టీతో గెలిపిస్తాం
- రాగిడి లక్ష్మారెడ్డి



**శుభ తెలంగాణ :**ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ ఎన్టీఆర్ నగర్లో బి ఆర్ ఎస్ లో చేరికల పర్వం పెద్ద ఎత్తున కొనసాగుతున్నది. ఎన్టీఆర్ నగర్ చెందిన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి గారు, ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి , మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకెళ్తుందన్నారు. టీఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుందని పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుతారి వాసు చారి ఎన్టీఆర్ నగర్ కాలనీ అధ్యక్షులు,బి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు, పి నరేష్ గౌడ్ ఉపాధ్యక్షులు, భీష్మ చారి ప్రధాన కార్యదర్శి, నాగేష్, ఎస్ భాస్కర్, జయమ్మ, లలిత, లక్ష్మి, కమలమ్మ, మరీఅమ్మ, భాగ్యలక్ష్మి ,గౌసియా చంద్రకాంత్, పరమేష్ గిరి, నర్సింగ్ రావు, నరసింహ, శ్రీకాంత్, విశాల్, రాములు, బండి యాదయ్య, చెన్నయ్య, రాములు, రాజేష్, 200 మంది కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో
మధు ప్రధాన కార్యదర్శి,ఎన్. సుధాకర్ చారి, సంజయ్ జైన్, మల్లేష్ యాదవ్, గజ్జల రాజు, ఎండి రిజ్వాన్, జహీర్, అజీజ్, మదన్, అల్లు, కార్తీక్, రాజ్ కుమార్ గౌడ్, సన్నీ గౌడ్, పవన్, కార్తీక్ రెడ్డి, జితేందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో యువజన నాయకుడు పుట్టినరోజు వేడుకలు

**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**చౌటుప్పల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు మున్నా పుట్టిన రోజు సందర్భంగా శనివారం మునుగోడు ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి, కౌన్సిలర్ బాబా షరీఫ్, 14 వార్డ్ ఇంచార్జ్ ఉడుగు రమేష్, చింతల రాజు, వర్కల రవి, జోర్రీ గల ఎల్లేష్, జుర్రిగల జ్ఞానేశ్వర్, అప్పిడి కిరణ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బొబ్బూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ సంఘం నిర్ణయం




**శుభ తెలంగాణ :** రాపోలు రమేష్ ను హైదరాబాద్ జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ పత్రిక ప్రకటన విడుదల చేసిన బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు
ఆర్ కృష్ణయ్య ఎంపి
మరియు తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి ఆర్ చందర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది రాపోలు రమేష్ ను హైదరాబాద్ కార్యదర్శిగా నియమించడం వల్ల బీసీ సంఘాల్లో కొత్త ఉత్సాహం నెలకొంది

## దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**చౌటుప్పల్ శుభ తెలంగాణ :**చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి 11 వ వార్డు విద్యానగర్ లో శనివారం దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. అనంతరం టీం ఫై యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే తన చేతుల మీదుగా భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గాదేవి ఉత్సవాలలో తన చేతుల మీదుగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అన్నదాన పోషకులు రామకృష్ణారెడ్డి దంపతులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాడూరు శిరీష పరమేష్, బాబా షరీఫ్, మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, టీం ఫైన్ అధ్యక్షులు పిల్లల మర్రి ధనుష్, కన్వీనర్ పవన్, సుర్వి పృథ్వి, జంగయ్య చారి, పోలోజు శ్రీలత, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారం నిర్వహించిన పైళ్ల వనిత రెడ్డి



**వలిగొండ శుభ తెలంగాణ :** వలిగొండ మండల కేంద్రంలో ని మల్లెపల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు కోసం పైళ్ల శేఖర్ రెడ్డి సతీమణి పైళ్ల వనిత మల్లెపల్లి గ్రామంలో ప్రతి గడపగడపతిరిగి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి గ్రామాన్ని ఇంకా మంచిగ అభివృద్ధిగా చేసుకోవాలని పైళ్ల వనిత కోరుకుంటు ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి మండల అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి పైళ్ల భీమార్జున్ రెడ్డి కొమురెల్లి సంజీవరెడ్డి పడమటి మమత పల్సం రమేష్ రేగు కొమురయ్య యారా శ్రీశైలం బుంగ పట్ల సుధాకర్ ఈతాప నరసింహ పల్లెర్ల రామచంద్రం, దొంతర పోయిన నరేష్, రేగు మహేష్, ఈతాప శ్రీనివాస్ పల్లెర్ల సహదేవ్ పడమటి కిషన్ తదితరులు పాల్గొన్నారు

## అంగరంగా ముస్తాబైన బతుకమ్మ ప్రాంగణం.

- ఆడపడుచులకు అందరికీ అన్ని రకాల సౌకర్యాలు: సర్పంచ్ నూనవత్ రమేష్ నాయక్.



**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :**ఎంతగానో ఎదురు చూస్తున్న సద్దుల బతుకమ్మ విద్యుత్ దీపా కాంతులలో ఒక వెలుగు వెలుగుతూ ఆడపడుచులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించడానికి రమేష్ నాయక్ పెయింటింగ్ లు ,విద్యుత్ లైట్లు, డీజే లు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలు జాగ్రత్తలు తీసుకున్నారు. అన్ని సంవత్సరాల లాగానే ఈ సంవత్సరం కూడా గూడూరు మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని చిన్న నుండి పెద్ద వరకు ఆడపడుచులు అందరూ సద్దుల బతుకమ్మకు స్వాగతం పలికి ఆటపాటలతో, కోలాటాలతో పండుగ వాతావరణం ఉవ్వెత్తున ఎగసిపడే విధంగా గ్రామంలో ఉన్న అందరూ సంతోషంగా పండుగను జరుపుకోవాలని రమేష్ నాయక్ తెలిపారు. ప్రజలకు పగలు, రాత్రులు విద్యుత్తు ఉపయోగపడే విధంగా భారీగా ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేశామని ఏఈ ప్రణీత్ తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ, దసరా పండుగకు కరెంటు కొరత లేదని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నూనవత్ రమేష్ నాయక్, కార్యదర్శి భీమా నాయక్, ఏఈ ప్రణీత్, లైన్ మెన్ రాఘవులు, వార్డ్ మెంబర్ గోపగాని శ్రీలత యాదగిరి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


## మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా బయ్యారం:... మండలంలోని కొత్తపేట గంధంపల్లి పంచాయతీ పరిధిలో పలు కాలనీవాసులు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో కండువా కప్పుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కోరం కనకయ్య పాల్గొని మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీపై ప్రజలు విశ్వాసం సన్నగిల్లిపోయిందని పథకాల పేరిట ప్రజలను ఊరిస్తూ మరోసారి అధికారంలోకి రావడానికి కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని గమనించిన, ప్రజలు కాంగ్రెస్ పార్టీని సరైన పాలన అందిస్తుందని ప్రజలకు నమ్మకం కలిగి పెద్ద ఎత్తున కాంగ్రెస్ వైపు ప్రజలు చూస్తున్నారని అన్నారు ఇల్లందు నియోజకవర్గంలో గిరిజనులు గిరిజనేతరులు అందరికీ ప్రభుత్వ పథకాలు అందించడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు రాబోయే రోజుల్లో ఇల్లందు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బీసీ కాలనీ సింగారం ఎస్సీ కాలనీ కొత్తపేట ఎస్సీ కాలనీ గంధంపల్లి ఎస్సీ కాలనీ చెందిన స్థానికులు సుమారుగా 600 మంది పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో భూక్య ప్రవీణ్ నాయక్ ,రాసమళ్ల నాగేశ్వరరావు ,బత్తిని రామ్మూర్తి కడియాల వెంకటరావు ,మాజీ సర్పంచ్ శ్రీనివాస్, గట్టు శీను, సురేష్ ,తదితరులు పాల్గొన్నారు

# కుసంగి గ్రామంలో పుంజుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ

జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విక్రమ్ గౌడ్



**శుభ తెలంగాణ :**మెదక్ జిల్లా టేక్మాల్ మండల్ కుసంగీ గ్రామం లో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా మండల పార్టీ అద్యక్షుడు భక్తుల వీరప్ప మరియు టేక్మల్ ప్రదాన కార్యదర్శి అవినాష్ జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ విక్రమ్ గౌడ్, కుసంగీ గ్రామ పార్టీ అద్యక్షుడు లక్ష్మయ్య, మొగుల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ మల్లయ్య టేక్మాల్ మండల్ బీఆర్ యస్ వి ప్రధాన కార్యదర్శి లింగమయ్య, కుసంగి గ్రామ వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు పార్టీ కార్యకర్తలు, క్రాంతి సేన మిత్రులు పాల్గొన్నారు... ఈరోజు స్థానిక ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు గ్రామంలో పర్యటించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేసి అభివృద్ధి, సంక్షేమ పథకాలు కార్యక్రమాలు, బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రతి గడపకు వెళ్లి వారికి క్లుప్తంగా వివరించి చెప్పాలని అన్నారు.... వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతి కిరణ్ కు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని టేక్మాల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు భక్తుల వీరప్ప అన్నారు... గ్రామానికి మరింత అభివృద్ధి చెందేలా మా వంతు కృషి చేస్తామని ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ గారి దృష్టికి తీసుకెళ్తామని భక్తుల వీరప్ప హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో జోగిపేట వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ గత రెండు సార్వత్రిక ఎన్నికలలో కుసంగి గ్రామం నుండి బీఆర్ ఎస్ పార్టీ కే మెజార్టీ వచ్చిందని, ఈసారి కూడా అంతకు మించిన మెజార్టీతో ఎమ్మెల్యే గా క్రాంతన్న ను గెలిపించాలని విక్రమ్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# మహిషాసుర మర్దిని దేవి అలంకరణలో దుర్గ మాత



**శుభ తెలంగాణ :**గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామంలోని గొల్లవాడలో ప్రతిష్టించిన దుర్గామాత. శనివారము ఏడవ రోజు సందర్భంగా మహిషాసుర మర్దిని దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం గ్రామ పురోహితులు భాగవతుల మోహన్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పోచారంలో విశ్వేశ్వర ఇంజనీరింగ్ కళాశాల వారు ఉచిత డెంటల్, ఐ క్యాంప్



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో విశ్వేశ్వర ఇంజనీరింగ్ కళాశాల వారు ఉచిత డెంటల్, ఐ క్యాంప్ శనివారం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాళ్లపల్లి వెంకటేష్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇంతకు గతంలో ఇప్పుడు మా గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల బృందం, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డిఆర్ కె. శర్మ, ఎ. వేణు, అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామ సర్పంచ్ అరుణ, ఉపసర్పంచ్ సాగర్, వార్డు మెంబర్స్ టీ.చిన్న, డి. లావణ్య, డి. సంతోష్, డి. అనిత, బి. యశోద, జి. రమేష్, పి. దేవేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో సహాయ కార్యక్రమాలు చేస్తున్న దాత్రినాధ్ గౌడ్



**శుభ తెలంగాణ :** ఈరోజు హఫీజ్ పేట్ డివిజన్, అంబేద్కర్ నగర్ స్మశానవాటికలో స్థానిక ప్రజల కోరిక మేరకు బి ఆర్ ఎస్ నాయకులు నిమ్మల ధాత్రీనాత్ గౌడ్ ఆద్వర్యంలో, ఎన్ ఎం జి సేవా ట్రస్టు ద్వారా బోర్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు సీతారాం, యాదగిరి, కేశవ్,చిట్టిబాబు, నరేందర్,ఆనంద్ పాల్, బాబీ, కాశమ్మ,పద్మ, చింటు తదితరులు పాల్గొన్నారు.

# భాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**శుభ తెలంగాణ :**పెద్ద వంగర మండలం అవుతాపురం గ్రామంలో బెల్లంకొండ అనిల్(32) మరణించగా ఆ మరణ విషయాన్ని తెలుసుకున్న మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ వారి భౌతికకాయనికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతినీ తెలియజేసరు వారు మాట్లాడుతూ కుటుంబంలో పెద్దదిక్కును కోల్పోయిన మీరు ఏలాంటి ఆందోళన చెందకుండా మనోధైర్యంగా ఉండాలని,మీకు అన్ని సమయాల్లో అండగా మేము అన్ని వేళలో చేదోడువాదోడుగా ఉంటామని అన్నారు .ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మెరబోయిన రవి,మండల %ంఎ% సెల్ అధ్యక్షుడు గద్దల స్వామీ,సుధాకర్, బొమ్మెరబోయిన ప్రభాకర్.సోమయ్య.సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కాసోజు సొమచరీ.చాట్ల లక్ష్మీనారాయణ.కాసోజు నరసింహచారీ. గదెరజు వెంకటేష్.ఓరుగంటి శివకుమార్ గౌడ్. బొమ్మెర బోయిన రాజు.పాలబిందల సంపత్.పగిడిపల హరీష్.బొదేపల్లి సందీప్.పగిడీపాల గోపాల్.బచ్చు ప్రభాకర్ మరియు తదితరుల పాల్గొన్నారు.

# నిజాయితీ, నీతివంతమైన పరిపాలన అందిస్తాం..



- ఎల్బీనగర్ బీఎస్పీ ఇంచార్జి జక్క యాదగిరి..

**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** అన్ని వర్గాలకు న్యాయం జరగాలన్న, అప్పు లేని రాష్ట్రం కావాలన్నా బీఎస్పీ పార్టీకి ఓటేయండి అని ఎల్బీనగర్ బీఎస్పీ ఇంచార్జి జక్క యాదగిరి అన్నారు.
ఎల్బీనగర్ హస్తినాపురం డివిజన్లో సంతోషిమాత కాలనీ, శ్రీ వెంకటేశ్వర కాలనీ, ఊర్మిళ నగర్, పద్మావతి నగర్ కాలనీలలో జక్క యాదగిరి ఇంటింటికి బిఎస్పీ కార్యక్రమం చేపట్టారు. అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరగాలన్న, భూకబ్జాలు లేని రాష్ట్రం రావాలన్నా, అప్పులు లేని రాష్ట్రం కావాలన్నా, బీఎస్పీ పార్టీకి ఓటేయాలని డివిజన్లోని ప్రజలను కలిసి బీఎస్పీ పార్టీ గురించి ప్రచారం చేయడం జరిగింది. బహుజనులందరూ ఏకమైతే, బీఎస్పీ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. నీతివంతమైన నిజాయితీ పరిపాలన రావాలంటే బిఎస్పి పార్టీకి ఓటేయాలని అడిగారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు అనగల స్వామి, ఎర్ర అశోక్, అనిల్ యాదవ్, గుత్తి శేఖర్, మహేష్, నరసింహ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు ఆరోగ్యానికి మంచిది



**శుభ తెలంగాణ :**మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో కుసంగి గ్రామ చైతన్య యూత్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఉత్సాహంతో క్రీడల పాటల పోటీలను నిర్వహిస్తున్నామని చైతన్య యూత్ అధ్యక్షులు, కె సంగమేశ్వర్ గౌడ్, సీనియర్ కోచ్ భగవాన్ రెడ్డి అన్నారు. శనివారం రోజు టేక్మాల్ మండలంలోని కుసంగి గ్రామంలో స్థానిక చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామ స్థాయి వాలిబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ,దసర సందర్బంగా యువత అందరు కలిసి మెలిసి ఉండాలని,చెడు వ్యసనాలకు దూరంగా ఉండి గ్రామంలో పండగ వాతావరణం కలిగించాలనే ఉద్యేశంతో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు.గ్రామ యువత చదువులతో పాటు క్రీడల్లో రాణించి తల్లిదండ్రులతో పాటు,గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహుకులు చైతన్య యూత్ కమిటీ సభ్యులు వెంకట్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, పాండు, గ్రామ క్రీడాకారులు, యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు

# దయన్న గెలుపే లక్ష్యంగా


డ్రైవింగ్ స్కూల్ ఓనర్స్ లిఅసోసియేషన్ ఆధ్వర్యంలో కార్లతో భారీ ర్యాలీ...!!



**శుభ తెలంగాణ :**జనగామ జిల్లా: పాలకుర్తి మండల కేంద్రంలోని డ్రైవింగ్ స్కూల్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 200 కార్లతో భారీ ర్యాలీ నిర్వహించి దయన్న కు మద్దతు తెలిపారు ర్యాలీలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ %ు =ఔ% శాఖ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారు వారిని భారీ గజమాలతో సన్మానించి కార్ల ర్యాలీ నిర్వహించారు

# కాంగ్రెస్, బీఎస్పీ ల నుంచి బిఆర్ఎస్ లోకి...

స్వాగతం పలికిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**శుభ తెలంగాణ :**పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండలం కొరిపల్లి, ఉప్పరగూడెం గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు బొట్టు మంచి ఆనంద్, చెన్నబోయిన రవి బి అర్ ఎస్ లో చేరగా, వారికి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
ఉప్పర గూడెం గ్రామానికి చెందిన పెద్ది కొమురయ్య, పెద్ది వెంకటయ్య, అనిల్, పాశం యాకయ్య, వెంకటేశం, ఎండీ రహీమ్ తదితరులు బి అర్ ఎస్ పార్టీలో చేరగా వారికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ఎమ్మెల్యే కూసుకుంట్ల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

- రాష్ట్ర అభివృద్ధి బి.ఆర్. ఎస్ తోనే సాధ్యం..
- మునుగోడు గడ్డపై బీఆర్ ఎస్ జెండా ఎగరడం ఖాయం..
- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**చౌటుప్పల్ శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యమని మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డ్ కి సంబందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువజన నాయకులు కాలేట్ల నాగరాజు సాగర్, రాణి దంపతులు , అదే వార్డ్ కి చెందిన వివిధ పార్టీలకు సంబందించిన నాయకులు ఎండీ సలీం ఎస్.కె యూసుబ్ బాబా, ఎండీ మైముధు, ఎస్ డి చందు పాషా, పొగద్త గోపి, ఈమడి ఈశ్వర్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి శనివారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధిస్తుందని, మూడవసారి ముఖ్యమంత్రిగా కేసిఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని అన్నారు. ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నిన మునుగోడు గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారి సమక్షంలో పార్టీలో చేరినట్లు నూతన కార్యకర్తలు తెలిపారు .ఈ కార్యక్రమంలో 20వ వార్డ్ కౌన్సిలర్ బాబా షరీఫ్, మున్సిపల్ అధ్యక్షులు ముత్యలా ప్రభాకర్ రెడ్డి,17వ వార్డ్ ఇంచార్జి చింతల మహిపాల్ రెడ్డి,పస్తం గంగా రాములు, భగవంత్ రెడ్డి,చిలువేరు మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'పట్నం'అభివృద్ధి చేసిన మంచి రెడ్డికే మరోసారి పట్టం కట్టాలి..



**ఇబ్రహీంపట్నం శుభ తెలంగాణ :** మంచాల మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో బూత్ స్థాయి సమావేశాన్ని నిర్వహించడం కార్యకర్తలని ఎన్నికలకు సన్నద్ధం చేయడం జరిగింది. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, లు మాట్లాడుతూ
తెలంగాణ రాష్ట్రాన్ని 75 సంవత్సరాల కాంగ్రెస్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదు కానీ 9 నెలల కాలంలో కెసిఆర్ చేసిన అభివృద్ధిన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం గత పాలకులు మరుగున పడేశారు మూడుసార్లు ఎమ్మెల్యే గెలిచిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి మార్చడం జరిగింది. అన్ని గ్రామాలకు డబుల్ రోడ్లు మౌలిక సదుపాయాలు బస్తీ దావకానలు పొందపడకల ఆసుపత్రి వంటి అనేక సౌకర్యాలను కల్పించి మరోసారి ప్రజల ముందుకు ఆశీర్వదించాలని వస్తున్నారు. ప్రజలు ఎన్నికలవేళ వచ్చి పోయే వారిని కాకుండా అనునిత్యం ప్రజల మధ్యన ఉండే మంచిరెడ్డిని నాలుగవసారి ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బుస్సు పుల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి కాట్రోత్ బహదూర్, దండేటి కార్ రవి, కుక్కుడాల రామిరెడ్డి, జానీ పాషా, మైలవరం ప్రభాకర్, అధ్యక్షులు పరమేష్ నాయకులు శ్రీరాములు, మహేందర్ యాదవ్, కర్ణాకర్ రెడ్డి, పద్మా రెడ్డి, అశోక్, శివ, రాజేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

